05ATP27_05ATP27.qxd 02-03-2024 PM 11:35 Page 1



# బియ్యం వేలం ద్వారా రూ.26,190 ఆదాయం

**-బూదగవి సూర్యనారాయణస్వామి ఆలయంలో సజావుగా వేలం**

ఉరవకొండ, మార్చి 2 ప్రభాతవార్త



వేలం నిర్వహిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని బూదగవి గ్రామంలో వెలసిన ప్రసిద్ధ సూర్య నారాయణస్వామి ఆలయంలో బియ్యం వేలం ద్వారా ఆలయానికి 26,190 రూపాయలు ఆదాయం సమకూరింది. గతనెల 16వ తేదీన జరిగిన రథసప్తమి పర్వదిన వేడుకల సందర్బంగా స్వామివారికి కానుకలుగా భక్తులు సమర్పించిన బియ్యంను శనివారం ఆలయంలో సమూహ ఆలయాల కార్యనిర్వహణ అధికారి అ ఒగదాల క్రిష్ణయ్య ఆధ్వర్యంలో పెన్నహోబిళం లక్ష్మినరసింహస్వామి ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ పర్యవేక్షణలో బహిరంగ వేలం నిర్వహించారు. వేలంలో 9 మంది 2వేల రూపాయల చొప్పున డిపాజిట్ చెల్లించి పాల్గొనగా గ్రామానికి చెందిన బి.తిప్పేస్వామి కేజీ 45రూపాయలుచొప్పున 582కేజీల బియ్యాన్ని వేలంలో దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## ఏవీఆర్ పాఠశాలలో అట్టహాసంగా కాన్వకేషన్ కార్యక్రమం

ఉరవకొండ, మార్చి 2 ప్రభాతవార్త



కాన్వకేషన్ సర్టిఫికేట్లు అందుకున్న చిన్నారులతో ప్రిన్సిపాల్ విక్రమ్‌బాబు

పట్టణంలోని ఏవీఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం కిండర్‌గార్టెన్ అండ్ ప్రైమరీ కిడ్జ్ కాన్వకేషన్ సెర్మోరీ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. పాఠశాల ప్రిన్సిపాల్ విక్రమ్‌బాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పూర్వ ప్రాధమిక విద్య పూర్తీ చేసుకొని ప్రాధమిక విద్యలోకి అడుగు పెడుతున్న విద్యార్థులు, ప్రాధమిక విద్య పూర్తీ చేసుకొని ఉన్నత విద్యలో అడుగుపెడుతున్న విద్యార్థులకు కాన్వకేషన్ పట్టాలు, మెడల్స్ అందజేశారు. ఈ సందర్బంగా విద్యార్థుల ఆధ్వర్యంలో కొనసాగిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతానికి అవగాహన ర్యాలీలు

**- మానవహారాలు, పోలియో రహిత సమాజం నిర్మిస్తామని ప్రతిజ్ఞ**

ఉరవకొండ, మార్చి 2 ప్రభాతవార్త



అవగాహన ర్యాలీ దృశ్యం

ఈనెల 3వ తేదీన ఆదివారం (నేడు) జరిగే పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయాలని కోరుతూ ఉరవకొండ పట్టణం తోపాటు మండల పరిధిలోని రాకెట్ల, పి.కౌకుంట్ల గ్రామాల్లో శనివారం ఆయా సీహెచ్‌సీ, పీహెచ్‌సీల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీలు జరిగాయి. ఉరవకొండ సీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ సాహిత, డాక్టర్ వినీతల ఆధ్వర్యంలో రాకెట్ల పీహెచ్‌సీలో వైద్యాధికారి డాక్టర్ పావని, పి.కౌకుంట్లలో డాక్టర్ అనికేత్ ఆధ్వర్యంలో నిండు జీవితానికి రెండు చుక్కలు, పోలియో చుక్కల మందు వేయిద్దాం..పోలియోను నిర్మూలిద్దాం అంటూ పాఠశాలల విద్యార్థులతో కలిసి నినాదాలు చేస్తూ అవగాహన ర్యాలీలు, మానవహారాలు, పోలియోరహిత సమాజం కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞచేయించారు. ఉరవకొండ సీహెచ్‌సీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ శమంతకమణి, మమత, సులోచన, ఆనంద్‌కుమార్ నాయక్, శాహిజీద, సచివాలయం ఆరోగ్య కార్యకర్త లు అర్చన, సుభాషిణి, మాలాశ్రీ, లక్ష్మి, సుమలత, లాబ్ టెక్నీషియన్ కైలాసం, రాకెట్ల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పెన్నహోబిళం ఆలయ కమిటీ మాజీ చైర్మెన్ యం.అశోక్‌కుమార్, సీహెచ్‌ఓ నాగరంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్.యండి.షఫీ, సూపర్‌వైజర్లు శేఖర్, స్వర్ణలత, సచివాలయం ఏఎన్ఎం పద్మావతి, పి.కౌకుంట్ల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకుటర్ యం.వెంకటరమణ, ఆరోగ్య సహాయకులు ప్రసాదరావు, నాగరాజు, ఏఎన్ఎం నీలావతి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉరవకొండలో అమ్మా నాన్నకు..ప్రేమతో వృద్ధాశ్రమం..!

**-ఆర్‌జేఈ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శివరామిరెడ్డి కాలనీలో ఏర్పాటు**

ఉరవకొండ, మార్చి 2 ప్రభాతవార్త



వృద్ధాశ్రమాన్ని రిబ్బన్ కత్తిరించి ప్రారంభిస్తున్న దృశ్యం

పట్టణంలోని శివరామి రెడ్డి కాలనీ 2వ లైన్‌లో (ప్రభుత్వ డిగ్రీ కళాశాల వెనుక) అమ్మా నాన్నకు.. ప్రేమతో వృద్ధాశ్రమం ఏర్పాటైంది. ఆర్‌జేఈ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆశ్రమాన్ని శనివారం ఆర్‌జేఈ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఫాస్టర్ సురేష్, ఫాస్టర్ జగదీష్‌ల ఆధ్వర్యంలో శనివారం లాంఛనంగా ప్రారంభించారు. వృద్ధాశ్రమంలో వృద్ధులకు, వికలాంగులకు పరదేశులకు వసతి, ఆహారం కల్పించడంతోపాటు మానసిక ప్రశాంతతకై ఆధ్యాత్మికతను బోధించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

## క్యాన్సర్ బాధితురాలికి ఆర్థిక సాయం, నిత్యవసర వస్తువుల పంపిణీ

**-పయ్యావుల సోదరుల సహకారంతో అందించిన టీడీపీ నాయకులు**

ఉరవకొండ, మార్చి 2 ప్రభాతవార్త



బాధితురాలు పూజారి జయలక్ష్మికు ఆర్థిక సాయం, నిత్యవసర వస్తువులు అందిస్తున్న టీడీపీ నాయకులు

పట్టణంలోని 11వ వార్డులో నివసించే క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఆపరేషన్ చేయించుకున్న చేనేత కార్మికురాలు పూజారి జయలక్ష్మికు టీడీపీ నాయకులు ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు సహకారంతో 5వేల రూపాయల నగదుతోపాటు నిత్యవసర వస్తువులను అందజేశారు. జయలక్ష్మి ఆర్థిక ఇబ్బందులతో సతమతమవు తోందని తెలిసి ఆమె ఇంటికి వెళ్లిన టీడీపీ చేనేత విభాగం నాయకులు నగదు, నిత్యవసరాలను అందించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పెద్దకోట్ల రాజేష్, నాయకులు పల్లా నరసింహులు, బీరే శేఖర్, శంకర సుదర్శన్, ప్రతాప్, నిమ్మల ప్రసాద్, ప్రభాకర్, శివ, లాలుస్వామి, నారాయణ, వడ్డే శివ పాల్గొన్నారు.

## పల్స్‌పోలియోపై అవగాహన ర్యాలీ

శ్రీసత్యసాయి జిల్లా(వైద్యం), మార్చి 02, ప్రభాతవార్త



అవగాహనర్యాలీ నిర్వహిస్తున్న వైద్యాధికారులు

శ్రీసత్యసాయి జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డా.ఎస్.వి.కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం జరగబోవు జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా శనివారం ఎనుములపల్లి నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ఈ ర్యాలీ నిర్వహించారు. అందులో భాగంగా గణేష్ సర్కిల్ వద్ద జడ్పి హెచ్‌ఎస్ విద్యార్థులచే మానవహారంతోపాటు ప్రతిజ్ఞ చేయించారు. అదే విధంగా విద్యార్థులచే పోలియోపైన వివిధ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా డిఎంహెచ్‌ఓ మాట్లాడుతూ, ఆదివారం రోజు ప్రతి గ్రామంలో ఉదయం 07:00 గంటల నుండి సాయంత్రం 05:00 గంటల వరకు ఆ రోజు మిస్సయిన వారికి 4,5 తేదీలలో ఇంటింటికి వెళ్ళి పిల్లలకు పోలియో చుక్కలు వేయాలన్నారు. దీని ఉద్దేశ్యం ప్రతి బిడ్డకు చుక్కలు వేసి పోలియోవ్యాధిని తరిమికొట్టి అంగవైకల్యాన్ని దూరం చేయడం మనందరి బాధ్యత అన్నారు. పోలియో బారిన పడితే అంగవైకల్యాన్ని దూరం చేయలేమని, తద్వారా ప్రభుత్వాలపైన భారం పడుతుందని అందు వల్ల ప్రతి తల్లిదండ్రులు దీనిని గ్రహించి పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే ప్రభుత్వం ఇచ్చే అన్ని టీకాలతో పాటు ఆదివారం వేసే పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజాన్ని నిర్మించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా.కృష్ణయ్య, జిల్లా టిబి మరియు లెప్రసి అధికారి డా.తిప్పయ్య, డిప్యూటీ డిఎంహెచ్‌ఓ నివేదిత, ఎనుములపల్లి వైద్యాధికారి జోత్స్న, జిల్లా వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. హెల్త్3: బాలాజీ నాయక్‌కు కండువా వేస్తున్న వి.వి.లక్ష్మినారాయణ

## జై భారత్ నేషనల్ పార్టీ నియోజకవర్గ కో-ఆర్డినేటర్‌గా బాలాజీనాయక్

శ్రీసత్యసాయి జిల్లా (వైద్యం), మార్చి 02, ప్రభాతవార్త

జైభారత్ నేషనల్ పార్టీ పుట్టపర్తి నియోజకవర్గ కో ఆర్డినేటర్‌గా ఓడిసి మండలం నాయనకోటకు చెందిన బాలాజీనాయక్‌ను నియమిస్తూ ఆ పార్టీ అధినేత వి.వి.లక్ష్మినారాయణ ఉత్తర్వులు అందజేశారు. ఈ మేరకు శుక్రవారం వియవాడలో జైభారత్ నేషనల్ పార్టీ కార్యాలయం నందు వి.వి.లక్ష్మినారాయణను మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని బాలాజీ నాయక్ తెలియజేశారు. తన మీద నమ్మకంతో తనకు ఇంతటి బృహత్తర బాధ్యతను అప్పగించినందుకు సర్వదా రుణపడి ఉంటానని, పార్టీ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

## ఘనంగా సాయి విద్యానికేతన్ పాఠశాల వార్షికోత్సవం

పుట్టపర్తిరూరల్, మార్చి 02, ప్రభాతవార్త



విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందిస్తున్న ప్రిన్సిపాల్ సాయిగీత

పట్టణంలో శ్రీసాయి విద్యానికేతన్ పాఠశాల 24వ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని విద్యార్థులకు గత 24 సంవత్సరాలుగా క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తూ ఎప్పుడూ ముందు స్థానంలో నిలుస్తున్నదని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ సాయిగీత పేర్కొన్నారు. సత్యసాయి సేవా సంస్థలు నిర్వహించిన వ్యాసరచన, సాంస్కృతిక కార్యక్రమాలు, పాటల పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరచి వివిధపతకాలను తమ పాఠశాల విద్యార్థులు సాధించారన్నారు. నేషనల్ స్థాయిలో నిర్వహించిన వాలీబాల్ పోటీలలో పాల్గొని విజయ్, సుధీన్ అనే విద్యార్థులు విజయదుందుభి మోగించారని, విద్యాభ్యాసం ముగిసిన తరువాత విద్యార్థులు ఉన్నత స్థానాలలో నిలుస్తుండడం గర్వంగా ఉందన్నారు. అనంతరం విద్యార్థులకు బంగారు పతకాలతో పాటుప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు, విద్యార్థులు తల్లిదండ్రుల, పాఠశాల అధ్యాపక బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలల ఆకస్మిక తనిఖీలు

పుట్టపర్తిరూరల్, మార్చి 02, ప్రభాతవార్త



మధ్యాహ్న భోజనంను పరిశీలిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని పాఠశాలలను ఎంఇఓ-2 ప్రసాద్ శనివారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఇందులో భాగంగా బీడుపల్లి పాఠశాలలో మధ్యాహ్నభోజన పథకం, మరుగుదొడ్లు, పారిశుధ్యం తదితర వాటిని పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పాఠశాల రికార్డులు, చిక్కీలు, జాగరీరికార్డ్స్, నైట్ వాచ్‌మెన్ అటెండెన్స్, పాఠశాలకు వచ్చే ఎస్ఎంఎఫ్ స్కూల్ మార్టరింగ్ ఫండ్స్ ఏవిధంగా ఉపయోగిస్తున్నారు? సివిల్ రిపేర్లకు ఉపయోగించే వలనే ఇతర పనులు ఉపయోగించి ఈ నెల 15వ తేది లోపు అన్ని రిపేర్లు చేయించాలని ప్రధానోపాధ్యాయులు జివి.రమణను ఆదేశించారు. ప్రశాంతి పాఠశాలలో నాడు-నేడు క్రింద జరుగుతున్న పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. 70% పనులు పూర్తి కావడంతో సంతృప్తి వ్యక్తం చేసి మిగిలిన పనులు 15 రోజుల్లో పూర్తి చేయాలని సూచించారు. అనంతరం బీడుపల్లి పాఠశాలలో రికార్డులను పరిశీలించారు.

## టిడిపికి తూముచెర్ల సర్పంచు బంగి మల్లేష్ షాక్

**- ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరిన బంగి మల్లేష్**



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

కనగానపల్లి, మార్చి 2 ప్రభాతవార్త

రాప్తాడు నియోజకవర్గం కనగానపల్లి మండలం తూముచెర్ల సర్పంచు బంగి మల్లేష్ తెలుగుదేశం పార్టీకి షాక్ ఇచ్చాడు. తెలుగుదేశం పార్టీలో కీలకంగా పనిచేస్తున్న బంగిమల్లేష్.. ఆ పార్టీ విధానాలు, పరిటాల కుటుంబ వైఖరి నచ్చక పార్టీని వీడారు. శనివారం ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్ రెడ్డి, సమక్షంలో వైసీపీలో చేరారు. వచ్చే ఎన్నికల్లో రాప్తాడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు నా శాయశక్తుల కృషి చేస్తానని ఈ సందర్భంగాఆయన అన్నారు.

## ఔట్‌సోర్సింగ్ వర్కర్ల జీతాల పెంపుపై హర్షం

గుంతకల్లు టౌన్, మార్చి 2 ప్రభాతవార్త

మున్సిపల్ పబ్లిక్ హెల్త్, ఔట్ సోర్సింగ్ వర్కర్ల జీతాల పెంపుపై గుంతకల్లు మున్సిపల్ పారిశుధ్య కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు వీరభద్రస్వామి శనివారం హర్షం వ్యక్తం చేశారు. 20కిపైగా డిమాండ్లతో 16 రోజుల పాటు చేసిన సమ్మె ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం 7 డిమాండ్లను పరిష్కరించిందని తెలిపారు. ఇంజనీరింగ్ వర్కర్లకు సంబంధించిన సమస్యల అధ్యయనానికి 10వతేదీ వరకు గడువు కోరారన్నారు. వాటితో పాటు ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి 19 కోట్ల వరకు బకాయిలు వున్నాయని వీటికి కూడా పరిష్కారం చూపాలని ఆయన డిమాండ్ చేశారు.

## గిరిజన ప్రజల సమస్యలను పరిష్కరించాలి

**- రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్**

**- సమస్యలపై స్పందించిన జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు**

పుట్టపర్తి, మార్చి 2 ప్రభాతవార్త



మాట్లాడుతున్న ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్‌నాయక్

జిల్లాలో గిరిజన ప్రాంత తండాలలో నివసిస్తున్న ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నట్లు గుర్తించడం జరిగిందని, జిల్లా ప్రభుత్వ యంత్రాంగం తరపున వాటి పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టి పరిష్కరించాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్‌నాయక్ కోరారు. ఈ సందర్భంగా ఆయన శనివారం ఉదయం కలెక్టర్‌లో జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబును కలిసి ప్రత్యేక సమావేశం ద్వారా పలు గిరిజన సమస్యలను విన్నవించారు. ముఖ్యంగా ముదిగుబ్బ మండలం జొన్నల కొత్తపల్లి తండాలో ప్రధాన రోడ్డు సమస్య ఉందని రహదారి లేక గిరిజన ప్రాంత ప్రజలు చాలా కాలంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని కలెక్టర్ దృష్టికి తెలిపారు.

**గిరిజన సమస్యలను పరిష్కరిస్తాం : జిల్లా కలెక్టర్ :** రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్‌నాయక్ తెలిపిన సమస్యలపై కూలంకుశంగా చర్చించిన జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ జిల్లా ప్రభుత్వ యంత్రాంగం ఆధ్వర్యంలో గిరిజన తండాలలో ప్రజానీకం ఎదుర్కొంటున్న స్మస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ముదిగుబ్బ మండలం జొన్నల కొత్త పల్లి తండాను గతంలో తాను కూడా సందర్శించడం జరిగిందని తండాలో రోడ్డు నిర్మాణం చేపట్టాలని తండా వాసులు తనను కోరడం జరిగిందని ఈ విషయంలో అవసరమైన మేరకు చర్యలు చేపట్టి రోడ్డు నిర్మాణానికి తనవంతుగా కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్‌ఓ కొండయ్య, జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## పన్నుపై వడ్డీ మాఫీ వినియోగించుకోండి

**-మున్సిపల్ కమీషనర్ రామ్‌కుమార్**

ధర్మవరం, మార్చి 2 ప్రభాతవార్త



మీడియాతో మాట్లాడుతున్న మున్సిపల్ కమీషనర్ రామ్‌కుమార్

ఆస్తిపన్ను, ఖాళీ జాగాల పన్నులపై వడ్డీ మాఫీని సద్వినియోగం చేసుకోవాలని ధర్మవరం మున్సిపల్ కమీషనర్ రామ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం జిఒ నెంబర్ 35 ప్రకారం ఆస్తి, ఖాళీ జాగా పన్నుల విషయంలో ఈ ఆర్థిక సంవత్సరం వరకు ఉన్న పాత బకాయిల పన్నుపై విధించిన వడ్డీని ఏక మొత్తంగా మాఫీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ వడ్డీ మాఫీ పొందాలంటే పన్ను చెల్లింపు దారులు బకాయి వున్న మొత్తాన్ని ఈ ఆర్థిక సంవత్సరంలో ఒకేసారి ఏక మొత్తంలో ఈ నెల 31వతేదీలోపు చెల్లించినట్లు అయితే ఈ వడ్డీ మాఫి మినహాయింపు వర్తిస్తుందని తెలిపారు. కావునా ఆస్తిపన్ను చెల్లింపుదారులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పన్నులను కౌంటర్‌లో గానీ సంబంధిత వార్డు సచివాలయాల్లో గాని, డిజిటల్ చెల్లింపులు, ఆన్‌లైన్ ద్వారాగాని, నెట్ బ్యాంకింగ్ ద్వారా, డెబిట్ అండ్ క్రెడిట్ కార్డుల ద్వారా, యుపిఐ ద్వారా చెల్లించవచ్చాన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సకాలంలో పన్నులు చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కమీషనర్ తెలిపారు.

## స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరగాలి

**-అధికారులకు సూచించిన ఆర్డీఓ వెంకటశివరామిరెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ

ధర్మవరం, మార్చి 2 ప్రభాతవార్త

స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అధికారులు తమ విధులు నిర్వర్తించాలని ఆర్డీఓ వెంకటశివరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్బంగా శనివారం ఆర్డీఓ కార్యాలయంలో నియోజకవర్గంలోని ధర్మవరం, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ, మండలాల్లోని ఎన్నికల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఆర్డీఓ మాట్లాడుతూ ఎన్నికల విధులు, నిర్వర్తించాల్సిన బాధ్యతలు, చేపట్టాల్సిన



కార్యక్రమానికి హాజరైన అధికారులు

విధి విధానాలపై సూచనలు ఇచ్చారు. ప్రతి పోలింగ్ బూత్‌లో ఎన్నికలకు సంబంధించిన వసతులు, సౌకర్యాలు వున్నాయా లేదా స్పష్టమైన సమాచారంతో ముందుండాలని తెలిపారు. పోలింగ్ బూతుల్లో సౌకర్యాలు, ఓటర్లు ఓటు వేసేందుకు అనుకూలమైన వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఏ పోలింగ్ బూత్‌లో కూడా ఎటువంటి తప్పిదాలు లేకుండా రాష్ట్ర ఎన్నికల అధికారులు తెలిపిన మేరకు ప్రతి అధికారి నియమ, నిబంధనలు పాటించి ఎన్నికలు విజయవంతంగా నిర్వహించడంలో కీలకం కావాలన్నారు. అదేవిధంగా సెక్టార్ ఆఫీసర్లు, సెక్టర్ పోలీసులు, సూపర్‌వైజర్లు ఎన్నికలు విజయవంతం కావడంలో బాధ్యతగా విధులు నిర్వర్తించినప్పుడే ఎన్నికలు సజావుగా జరుగుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రామ్‌కుమార్, అసిస్టెంట్ కమీషనర్ మధుసూదన్‌రెడ్డి, డిఎఒ రమేష్‌బాబు, నియోజకవర్గంలోని నాలుగు మండలాల తహశీల్దార్లు, 32 మంది సెక్టార్ ఆఫీసర్లు, 32 మంది సెక్టార్ పోలీసులు, 28 మంది సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన హజరత్ మస్తాన్‌వలి ఉరుసు మహోత్సవం

శ్రీసత్యసాయిజిల్లా(వైద్యం), మార్చి 02, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కొత్తచెరువులో వెలసిన హజరత్‌సయ్యద్‌షా మస్తాన్ వలి 121వ ఉరుసు మహోత్సవం గురువారం చాదర్ గలఫ్‌తో ప్రారంభమై శనివారం జియారత్ కార్యక్రమంతో ముగిసింది. మూడు రోజుల పాటు జరిగిన ఈ మహోత్సవాలలో మతసామరస్యాన్నిచాటుతూ పెద్ద ఎత్తు హిందూ,ముస్లిం భక్తులు మస్తాన్ వలి దర్గాను సందర్శించిప్రత్యేక పూజలు చేయించుకొని ఆయన కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమానికి పోలీసులు గట్టిబంబస్తు నిర్వహించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పర్యవేక్షించినందుకు వారికి దర్గాకమిటీమేనేజర్ అతావుర్ రహిమాన్ కృతజ్ఞతలు తెలిపారు.

## అమిలినేని సురేంద్రబాబును కలిసిన టిడిపి కుందుర్పి నాయకులు



అమిలినేని సురేంద్రబాబును సత్కరిస్తున్న కుందుర్పి టిడిపి నేతలు

కుందుర్పి, మార్చి 2 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబుని కుందుర్పి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబుని రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్న లక్ష్యంతో పని చేస్తామన్నారు. ఈ సారి చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిని చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కుందుర్పి మాజీ సర్పంచు పెద్ద నరసింహప్ప, కుందుర్పి టిడిపి టౌన్ కన్వీనర్ రంగనాథ్, పూల వెంకటేష్, అపిలేపల్లి రామిరెడ్డి, మాంతపురం బోయ ఈరన్న, షాపరి గుండప్ప, సద్దుల శ్రీనివాసులు, కుందుర్పి టిడిపి యూత్ అసోషియేషన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్స్‌పోలియోను సద్వినియోగం చేసుకోండి

**- ర్యాలీ నిర్వహించిన నర్సులు**



ర్యాలీ నిర్వహిస్తున్న నర్సులు

గోరంట్ల, మార్చి 2 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా ఉన్నప్రజలు పల్స్ పోలియో దినోత్సవానిన పురస్కరించుకుని శనివారం ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రభుత్వ ఆసుపత్రి నుంచి బస్టాండ్ వరకు ఆసుపత్రి సిబ్బంది ర్యాలీ నిర్వహించి బస్టాండ్‌లో మానవ హారం నిర్వహించారు. ఆదివారం పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రిలో పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని ప్రజలకు ప్రతి ఒక్కరు పిల్లలకు పోలియో చుక్కలు వేయించి వారి ఆరోగ్యాన్ని కాపాడాలని కోరారు.

## సైన్స్ ప్రాజెక్టులో ప్రతిభ చాటిన భవ్యశ్రీ

**- భవ్యశ్రీకి బహుమతిని ప్రధానం చేసిన కరస్పాండెంట్ ఆర్డర్ లూయిస్**

పామిడి, మార్చి 02 ప్రభాతవార్త



భవ్యశ్రీకి బహుమతిని అందజేస్తున్న కరస్పాండెంట్ ఆర్డర్ లూయిస్

పట్టణానికి చెందిన వైసీపీ జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి పామిడి సూరి కుమార్తె ట్రినిటీ పాఠశాలలో 9వ తరగతి విద్యనభ్యసిస్తున్న భవ్యశ్రీ సైన్స్ ప్రాజెక్టులో అత్యంత ప్రతిభను కనబరిచి బహుమతిని సాధించింది. ఈమేరకు స్థానిక ట్రినిటీ పాఠశాలలో శనివారం నిర్వహించిన సమావేశంలో గతనెల 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని జరిగిన సైన్స్ ప్రాజుక్టు నందు అత్యంత ప్రతిభను చాటిన విద్యార్థినీ విద్యార్థులు భవ్యశ్రీ, ఆయేషా, కారికేయరెడ్డిలను అభినందనలతో ముంచెత్తారు. ఈసందర్బంగా పాఠశాల కరస్పాండెంట్ ఆర్డర్ లూయిస్ మాట్లాడుతూ విద్యార్థుల్లో వ్యక్తిత్వాన్ని పెంపొందించి సత్ప్రవర్తన కల్పించటానికి కృషి చేస్తున్నానని తెలిపారు. శాస్త్ర సాంకేతిక రంగంలో విద్యార్థులు రాణించాల్సిన అవసరం ఎంతైనావుందన్నారు. విద్యతోనే దేశాభివృద్ది సాధ్యం అన్నారు. విద్యార్థుల్లో దాగివున్న నైపుణ్యాన్ని వెలికి తీయటానికి సైన్స్ ప్రాజెక్టులు ఎంతగానో దోహద పడుతాయంటూ తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ప్రోత్సహించాలని కోరారు. విద్యాప్రమాణాలు అడుగంటిపోతున్న తరుణంలో విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకుని ఉపాధ్యాయులు బోధిస్తున్న విద్యను ఏకాగ్రత, క్రమశిక్షణతో ఆలకించిన పుడే వారు ఎక్కడైనా విజయాన్ని చేరుకోగలరని తెలియజేశారు. సైన్స్ ప్రాజెక్టులో అత్యంత ప్రతిభను కనబరిచి బహుమతిని పొందిన భవ్యశ్రీ భవిష్యత్తులో విద్యతో పాటు క్రీడలు, సైన్స్ ప్రాజెక్టులో అత్యుత్తమ ప్రతిభను చాటుతూ విజయాన్ని సాధించి మరిన్ని బహుమతులను తన సొంతం చేసుకుంటూ విద్యనభ్యశించిన పాఠశాలకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు మంచి గుర్తింపును తీసుకురావాలంటూ పాఠశాల కరస్పాండెంట్ ఆర్డర్ లూయిస్ ఆమెను అభినందించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హత ప్రామాణికంగా పింఛన్ అందిస్తున్న ఘనత సీఎం జగన్‌దే

**- మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ ఓ బిరెడ్డి**

అనంతపురం సిటీ, మార్చి 2 ప్రభాతవార్త



డయాలసిస్ పేషంట్‌కు పెన్షన్ అందిస్తున్న మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ ఓబిరెడ్డి

రాష్ట్రంలో కులాలు, మతాలు, పార్టీలు చూడకుండా అర్హత ప్రామాణికంగా పింఛన్లు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందని అనంతపురం మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ ఓబిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని నవోదయ కాలనీ సచివాలయంలో కుళ్లాయప్పకు డయాలసిస్ పెన్షన్ కింద రూ.10వేలను శనివారం పంపిణీ చేశారు. మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ ఓబిరెడ్డి, స్థానిక కార్పోరేటర్ సంపంగి రామాంజినేయులు చేతులు మీదుగా పెన్షన్ మొత్తాన్ని రూ.10వేలు నగదును అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో పింఛన్లు పొందాలంటే జన్మభూమి కమిటీలు చెప్పిన వారికి మాత్రమే వచ్చే వన్నారు. నేడు ముఖ్యమంత్రి వాలెంటీర్లు, సచివాలయ వ్యవస్థ ద్వారా అర్హులందరికీ ఇంటి వద్దకే 1వ తేది తెల్లవారు జామునే పింఛన్లు అందిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలకు మేలు చేస్తున్న సీఎం జగన్‌కు ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డికి అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన సూచించారు. కార్యక్రమంలో సచివాలయ అడ్మిన్ శ్రావణి, వెల్ఫేర్ సెక్రెటరీ ఆదినారాయణ, వాలెంటీర్లు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

06ATP27_06ATP27.qxd 02-03-2024 PM 11:33 Page 1



## నేడు ఆసుపత్రిని ప్రారంభించనున్న ఎమ్మెల్యే

గుత్తి, మార్చి 2 ప్రభాతవార్త

మండలంలోని బేతాపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆసుపత్రి భవనంతో పాటు చెట్నేపల్లి నుండి బేతాపల్లి వరకు నిర్మించిన తారురోడ్డు పనులను ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి ప్రారంభించనున్నట్లు మండల వైసిపి నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు,సచివాలయంకన్వీనర్లు,కార్యకర్తలు హాజరుకావాలని వారు కోరారు.

## పల్స్‌పోలియోపై అవగాహన ర్యాలీ

గుత్తి, మార్చి 2 ప్రభాతవార్త



ర్యాలీ చేస్తున్న దృశ్యం

నేటి సమాజంలో పోలియో రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అందుకు కేవలం రెండు పోలియో చుక్కలు వేయించాలని వక్తలు పిలుపునిచ్చారు. స్థానిక ప్రభుత్వ వైద్యశాల నుండి శనివారం అవగాహనర్యాలీని నిర్వహించారు. అనంతరం మానహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేయించారు. ఆదివారం జరగనున్న కార్యక్రమంలో 0-5 సంవత్సరాలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియోచుక్కలు వేయించాలని ఎంపిపి విశాలాక్షి, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో డాక్టర్లు విష్ణుమూర్తి, ప్రవీణ్, దివ్య, యల్లారాముడు, సూపర్‌వైజర్ లాజరస్, ఎఎన్‌ఎంలు, అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## గాయపడిన కానిస్టేబుల్ మృతి

గుత్తి, మార్చి 2 ప్రభాతవార్త



కానిస్టేబుల్ మృతి చెందిన దృశ్యం

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న కానిస్టేబుల్ మనోహర్ (34) శనివారం మృతి చెందారు. పెద్దవడుగూరు మండలం కదిరి గుట్టపల్లి గ్రామానికి చెందిన ఇతను సిఐఎస్ఎఫ్‌లో విధులు నిర్వహించేవారు. ఇతను గత నెల 25న తొండపాడు బ్రహ్మోత్సవాలకు హాజరైన క్రమంలో అక్కడ మోటర్‌సైకిల్ ఢీకొని గాయపడ్డారు. అనంతపురంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా కోమాలోకి వెళ్లారు. అతన్ని బెంగుళూరుకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందారు. ఈ సంఘటనపై ఎస్ఐ నబీరసూల్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## గుత్తిలో సైన్స్‌దినోత్సవం

గుత్తి, మార్చి 2 ప్రభాతవార్త



నమూనాలను విద్యార్థులు ప్రదర్శిస్తున్న దృశ్యం

గుత్తిలోని కోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం హెచ్ఎం సుబహాన్ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ వైజ్ఞానిక ప్రదర్శనలో భాగంగా నమూనాలను ప్రదర్శించారు. చంద్రయాన్, లాంచింగ్ స్టేషన్, అడ్వాన్స్డ్ స్మార్ట్ అగ్రికల్చర్ సిస్టం, గ్లోబల్‌వార్మింగ్, జీవన వైవిధ్యం, తదితర నమూనాలను వారు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శామ్యూల్, నాగమణి, చంద్రకళ, రఘువీర్, పులికొండ, దేశాయినాగరాజు, శ్రీరామిరెడ్డి, శేషాద్రి, తదితరులు పాల్గొన్నారు.

## మడకశిర టీడీపీ అభ్యర్థిని వెంటనే మార్చండి

- మడకశిర బెంగళూరు టీడీపీ ఫోరం సభ్యులు డిమాండ్

అమరాపురం,మార్చి 2,ప్రభాతవార్త:



సమావేశమైన దృశ్యం

మడకశిర నియోజకవర్గం బెంగళూరు టీడీపీ ఫోరం ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశం నందు మడకశిర తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని వెంటనే మార్చాలని తెలుగుదేశం పార్టీ అధిష్టానానికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కరిదాసన హట్టి కాంతరాజు,కొత్తపాల్యం హెచ్ సీనప్ప,మందలపల్లి రాధకృష్ణ,తొనస నపల్లి లోకేష్,మహేష్,ముత్తేపల్లి గురునాథ్,మసూరు నాగరాజు,కేకే పాళ్యం చంద్ర,రఘు,సుబ్బు తదితరులు పాల్గొన్నారు.కష్టకాలంలో మడకశిర నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసిన మడకశిర నియోజకవర్గం ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి నాయకత్వంలో కొత్త అభ్యర్థిని ఎంపిక చేయాలని వారు డిమాండ్ చేశారు.

## జాతర ఉత్సవాలకు కట్టదిట్టమైన భద్రతా చర్యలు

- మడకశిర సీఐ రాజకుమార్

అమరాపురం,మార్చి 2,ప్రభాతవార్త:



దేవాలయంలో విశేష పూజల దృశ్యం

మండల పరిధిలో హేమావతి గ్రామం నందు ఈ నెల 8వ తేది నుండి 15వ తేది వరకు జరిగే హెంజేరు సిద్ధేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు కట్టదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని మడకశిర సీఐ రాజకుమార్ పేర్కొన్నారు.హేమవతి గ్రామం నందు సీద్ధేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణాన్ని మరియు వాహన పార్కింగ్ మరియు ఇతర వ్యవస్థలపై ఆలయ కమిటీ చైర్మన్ మంజునాథ్‌తో పాటు స్థానిక ఎస్ఐ రామాంజనేయులు సమక్షంలో పరిశీలించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా గట్టి బందోడస్తు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.ముఖ్యంగా బ్రహ్మోత్సవాల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు తలెత్తకుండా ప్రత్యేక నిఘా ఏర్పటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.అనంతరం దేవాలయం నందు ప్రత్యేక పూజలోపాల్గొని స్వామివారి అశీస్సులు పోందారు.ఈ సందర్భంగా విచ్చేసిన పోలీసు అధికారులకు ఆలయ కమిటీ చైర్మన్ మంజునాథ్,ఆలయ అర్చకులు సిద్దలింగేశ్వర స్వామి ఆలయ సంప్రదాయం ప్రకారం సన్మానం చేశారు.

## వాహనాల తనిఖీ

అగళి, మార్చి 2 ప్రభాతవార్త



వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్ఐ వీరేష్

రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని మండలంలోకి ఎలాంటి నిషేదిత పదార్థాలు రాకూడదన్న ఉద్దేశ్యంతో ముందు జాగ్రత్తగా వాహనాలను ఎస్ఐ వీరేష్ తన సిబ్బందితో కలిసి నిషితంగా తనిఖీ చేస్తున్నారు. అక్రమంగా మద్యం, గుట్కా లాంటివి అసాంఘీక శక్తులు ఉపయోగించే పేలుడు పదార్థాలు లాంటివి మండలంలోకి రాకుండా చెక్‌పోస్టులో ఎస్ఐ చెక్ చేశారు. అదే విధంగా మండల పరిధిలో ఇసుక అక్రమ రవాణా, పేకాట, అక్రమ రవాణా, లాంటి వాటిని అరికడతామని తెలిపారు.

## ఆపదలో ఉన్న బాలుడికి అండగా నిలబడిన కౌన్సిలర్ సుభద్ర నాగేంద్ర

మడకశిర టౌన్, మార్చి 2 ప్రభాతవార్త



ధ్రువీకరణ పత్రం మంజూరుతో రూ.10వేలు పెన్షన్

ఆపదలో ఉన్న ఓ బాలుడికి స్థానిక కౌన్సిలర్ సుభద్ర నాగేంద్ర అండగా నిలబడి ధ్రువీకరణ పత్రం మంజూరు చేయడంతో ప్రభుత్వం ఆ బాలుడికి రూ.10 వేలు పింఛన్ అందించడంతో ఆ బాలుడి కుటుంబ సభ్యులు కౌన్సిలర్‌తో పాటు, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి, సిఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తదితరులకు కృతజ్ఞతలు తెలియజేశారు. వివరాల్లోకి వెళితే మడకశిర నగర పంచాయితీలోని 17వ వార్డు పాత ఎస్సీ కాలనీలో నివాసం ఉంటున్న దళిత హనుమంతరాయప్ప కుమారుడు అఖిల్ (16) గత 6 సంవత్సరాలుగా తలసేమియా వ్యాధితో బాధపడుతండేవాడు. ప్రస్తుతం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామితోపాటు, అధికారులు, స్థానిక కౌన్సిలర్ సుభద్ర నాగేంద్ర తదితరులు 17 వార్డులలో పర్యటించగా అఖిల్ అనే బాలుడి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే దృష్టికి అసలైన విషయం తీసుకుని రాగా తక్షణమే స్పందించిన ఆయన అఖిల్‌ను వెంటనే సంబంధిత శాఖ అధికారులు, వైద్యులు దగ్గరికి తీసుకెళ్లి బాలుడికి న్యాయం జరిగేలాచూడాలని ఎమ్మెల్యే స్థానికకౌన్సిలర్‌ను ఆదేశించడంతోపాటు సదరుకౌన్సిలర్ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న అఖిల్‌ను సంబంధిత అధికారులు, వైద్యులు దగ్గరికి తీసుకెళ్లి పరీక్షలు చేయించారు. దీంతో వైద్య ధ్రువీకరణ పత్రం మంజూరు చేయడంతో ప్రభుత్వం రూ.10వేలు పింఛన్ మంజూరు చేయడంతో శనివారం ధ్రువీకరణ పత్రంతోపాటు రూ.10వేలు పింఛన్ నగదును కౌన్సిలర్ సుభద్ర నాగేంద్ర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ సిస్టెంట్, స్థానిక వైసీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్డిటి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

అగళి, మార్చి 2 ప్రభాతవార్త



మహిళా దనిఓత్సవాన్ని జరుపుకుంటున్న దృశ్యం

ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అగళి, రొళ్ల మండలంలో కూలికుంట గ్రామంలో ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆర్డిటి అధికారి ఓబులేసు మాట్లాడుతూ.. లింగ వివక్షత లేని సమాజం అవసరమని, బాల్య వివాహాలను నిర్మూలించాలని, మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని ప్రసంగించారు. ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ మహిళలకు ప్రత్యేకమైన ప్రాధాన్యతను ఇచ్చి వారి అభివృద్దిని కాంక్షిస్తుందని అన్నారు. పిల్లలను బాగా చదివించాలని మహిళలకు హితబోద చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మారుతి, ఆర్గనైజర్ రవి తదితరులు పాల్గొన్నారు.

## పార్కింగ్ వేలం పాట ద్వారా అరవై వేలు ఆదాయం

అమరాపురం,మార్చి 2,ప్రభాతవార్త:

మండల పరిధిలో హేమావతి గ్రామ పంచాయతీ కార్యాలయం నందు బ్రహ్మోత్సవాలకు వచ్చే వాహనాలను నిలపడానికి ఏర్పాటు చేసిన వాహన పార్కింగ్ స్థానిక సర్పంచ్ నరేష్ బాబు సమక్షంలో శనివారం వేలం పాట నిర్వహించారు.ఇందులో హేమావతి గ్రామానికి చెందిన ఆర్.నరసింహ రాజుకు 60,500 రూపాయలకు పార్కింగ్ వేలం దక్కింది.అదేవిధంగా హేమావతి వారపు సంతను వేలం పాట వేయగా శివకుమార్ అనే వ్యక్తికి 30300 రూపాయలకు దక్కినట్లు గ్రామ కార్యదర్శి నరేస్ బాబు తెలిపారు.వేలం పాట దక్కించుకున్నవారు తక్షణం పూర్తి మొత్తం గ్రామ పంచాయతీకి చెల్లించాలని సూచించారు.

## టీడీపీ సీనియర్ నాయకుడు అనారోగ్యంతో మృతి

అమరాపురం,మార్చి 2,ప్రభాతవార్త:



పరామర్శిస్తూన్న దృశ్యం

మండల పరిధిలోని వి.ఆగ్రహారం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఎల్ఐసి ఎజెంట్ బిఎస్ మూర్తి మృతి చెందారు. స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు మృతుడి ఇంటికి వెళ్లి భౌతికగాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబసభ/్యలను పరామర్శించి ధైర్యంగా ఉండాలని మేము అండగా ఉంటామని మడకశిర నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే కె,ఈరన్న,సర్పంచ్ ధనుంజయ,మాజీ ఎంపిటిసి రాధకృష్ణ,నాగరాజు,వైస్‌సర్పంచ్ ఈరన్న,సిద్దేశ్,బిఎల్ఆర్ వీరకేతరాయ,కెంచప్ప,జయరామప్ప తదితరులు పరామర్శించి కుటుంబసభ్యులను ఓదార్చారు.

## నేటి నుంచి ఆరో తరగతికి దరఖాస్తులు ఆహ్వానం

అగళి, మార్చి 2 ప్రభాతవార్త

ఎపి ఆదర్శ పాఠశాలలో 2024-25 సంవత్సరానికిగాను ఆరో తరగతి పరీక్షలకు నోటిఫికేషన్ విడుదలైనట్లు ప్రిన్సిపాల్ జాఫర్ తెలిపారు. అప్లికేషన్లను ఈ నెల 2వ తేది అప్లికేషన్లు స్వీకరించడం ప్రారంభిస్తారని, అప్లికేషన్‌లు దరఖాస్తులు చేయడానికి ఈ నెల 31 వరకు, పరీక్ష తేది 21 ఏప్రిల్‌న ఉండునన్నారు. దరఖాస్తులను ఆన్‌లైన్‌లో చేసుకోవాలన్నారు.

## భజన మందిరంవద్ద రూ.7 లక్షలతో సిమెంటు రోడ్డు

-భూమిపూజచేసి పనులు ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, మార్చి 2 ప్రభాతవార్త



సిమెంటు రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

పట్టణంలోని 8వ వార్డులోని భజన మందిరంవద్ద మేజర్ గ్రామ పంచాయతీ 15వ ఆర్థిక సంఘం నిధులు 7 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేయతల పెట్టిన సిమెంటు రోడ్డ నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి శనివారం భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక వసతులు సమకూరి అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి సంక్షేమంతోపాటు అభివృద్ధి ప్రాధాన్యతనిస్తున్నారని, ఉరవకొండ అభివృద్ధికి తాము ప్రత్యేక చర్యలు తీసుకొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మీనుగ లలిత, ఉప సర్పంచ్ జి.వన్నప్ప, ఎంపీపీ యం.నరసింహులు, మాజీ ఎంపీపీ చందా చంద్రమ్మ, వార్డు సభ్యురాలు కురుబ మాధవి, నాయకులు యం.బసవరాజు, మూలగిరిపల్లి ఓబన్న, మీరాన్‌బాషా, బి.ఆసీఫ్, వేమన్న, పామిడి సలీమ్, కురుబ ప్రకాష్, చిన్న భీమ, హొన్నూరుసాబ్, చంగల మహేష్, సాదు కుళ్లాయిస్వామి, నిమ్మల వెంకటరమణ, అంగదాల అంజి, వడ్డే ఆంజినేయులు, వడ్డే మోహన్, నాగరాజు, మహానంది, శీన, విశ్వనాథ్, చిరంజీవి, రాజప్ప తదితరులు పాల్గొన్నారు.

## అనైతిక పొత్తుతో వస్తున్న టీడీపీ-జనసేన పార్టీలకు బుద్ధి చెప్పండి..!

-త్వరలో జరిగే ఎన్నికల్లో ఉరవకొండ సెంటిమెంట్‌ను బద్దలుకొట్టి చూపుతాం -మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, యాదవ కార్పొరేషన్ ఛైర్మెన్ హరీష్ యాదవ్

ఉరవకొండ, మార్చి 2 ప్రభాతవార్త



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, యాదవ కార్పొరేషన్ ఛైర్మెన్ హరీష్ యాదవ్

కేవలం అధికారమే లక్ష్యంగా ఎలాగైనా గెలవాలని అనైతిక పొత్తులతో వస్తున్న తెలుగుదేశం-జనసేన పార్టీలకు త్వరలో జరిగే ఎన్నికల్లో ప్రజలు గట్టిగా బుద్ది చెప్పాలని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, యాదవ కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మెన్ హరీష్ యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం వజ్రకరూరు మండలం పందికుంట గ్రామంలో నిర్వహించిన ఇంటింటికీ మన విశ్వన్న కార్యక్రమంలో భాగంగా విలేఖరులతో మాట్లాడారు. సంక్షేమ పథకాలు అమలు చేయడంవల్ల రాష్ట్రం శ్రీలంక అవుతుందని నాడు చెప్పినవారే ఇప్పుడు 6 గ్యారెంటీలు అంటూ వస్తున్నారని ఎద్దేవా చేశారు. గతంలో 650 హామీలు ఇచ్చి మోసం చేసి చివరికి అధికారిక వెబ్‌సైట్‌లో మేనిఫెస్టోను కూడా లేకుండా చేసిన చంద్రబాబును, ఆయన దత్తపుత్రుడు పవన్‌కళ్యాణ్‌ను ఎవరూ నమ్మరన్నారు. ఎన్నికల వేళ పయ్యావుల కేశవ్ జిమ్మిక్కులు మోదలు పెట్టారని విమర్శించారు. నాలుగున్నరేళ్ళు మోహం చాటేసి ఇప్పుడు గ్రామాల్లో పర్యటిస్తూ ఎనలేని ప్రేమను ఒలకబోస్తున్నాడని వాపోయారు. కేశవ్‌కు ఎన్నికలు వచ్చినపుడు మాత్రమే ప్రజలు గుర్తుకొస్తారని మిగిలిన రోజుల్లో ఆయన రాజధానికి మాత్రమే పరిమితమవుతారని ఆయన్ను నమ్మి మోసపోవద్దన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్ళుగా భావించి పాలన సాగిస్తున్న జగన్‌ను మళ్లీ సీయం చేసుకుందామని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీ ఉరవకొండలో గెలవదన్న సెంటిమెంట్‌ను ఈసారి బద్దలు కొట్టి చరిత్రను తిరగరాస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## జగన్ మళ్లీ సీయం, విశ్వ ఎమ్మెల్యే కావాలంటూ పాదయాత్ర..!

-పెన్నహోబిళం నుండి కసాపురం వరకు 50 కిలోమీటర్ల పాదయాత్ర

ఉరవకొండ, మార్చి 2 ప్రభాతవార్త



శ్రీనివాసరెడ్డి పాదయాత్ర ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి సతీమణి వై.భువనేశ్వరి

వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని, వై.విశ్వేశ్వరరెడ్డి ఎమ్మెల్యే కావాలని కోరుకుంటా జగన్మోహన్‌రెడ్డి అభిమాన సంఘం గౌరవాధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి పెన్నహోబిళం నుండి కసాపురానికి పాదయాత్ర చేపట్టారు. మండల పరిధిలోని ప్రసిద్ధ పెన్నహోబిళ క్షేత్రంలో శనివారం జరిగిన పాదయాత్ర ప్రారంభ కార్య క్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి సతీమణి వై.భువనేశ్వరి లక్ష్మినరసింహ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం 108 టెంకాయలు కొట్టారు. పాదయాత్ర 5 రోజులపాటు 50 కిలోమీటర్ల మేర కొనసాగుతుందని శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం నిరంతరాయంగా కొనసాగాలంటే జగన్మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని, ఉరవకొండ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే విశ్వేశ్వరరెడ్డి ఎమ్మెల్యే కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం వజ్రకరూరు ప్రధాన కార్యదర్శి రంగనాథ్‌యాదవ్, నాయకులు రమేష్, ప్రభాకర్, నరసింహులు, లక్ష్మినారాయణ, ఆదినారాయణ, ఓబులేసు, సుధాకర్ పాల్గొన్నారు.

## వైభవంగా లక్ష్మినరసింహుని ప్రాకారోత్సవం

-భక్తులతో కిటకిటలాడిన పెన్నహోబిళ క్షేత్రం

ఉరవకొండ, మార్చి 2 ప్రభాతవార్త



ప్రాకారోత్సవం దృశ్యం

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన లక్ష్మినరసింహ స్వామి ఆలయంలో స్వస్తిశ్రీ శోభకృత్‌నామ సంవత్సరం మాఘ శుద్ధ సప్తమి శనివారం సాయంత్రం లక్ష్మినరసింహుని ప్రాకారోత్సవం వైభవంగా జరిగింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత నృసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీర్చిగా ప్రధానాలయం చుట్టూ ప్రదీక్షిణ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి కూడా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తూనికలు కొలతల శాఖ అధికారుల మెరుపు దాడులు

గుడిబండ, మార్చి 2 ప్రభాతవార్త



చౌక దుకాణంలో రికార్డులు పరిశీలిస్తున్న సిఐ శివశంకర్

తూనికలు కొలతల శాఖ సిఐ శివశంకర్ ఆధ్వర్యంలో అధికారులు గుడిబండ, అమరాపురం, అగళి మండలాల్లో ప్రభుత్వ చౌక దుకాణాలు, ఫెర్టిలైజర్ దుకాణాలలో మెరుపు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా రేషన్ దుకాణ్యాలలో రేషన్ బియ్యం తదితర వస్తువులు సక్రమమైన పద్దతిలో అందజేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేసినట్లైతే లీగల్ మెట్రాలజీ అధికారులను సంప్రదించాలని కోరారు. అలాగే మూడు రేషన్ దుకాణాలలో రేషన్ బియ్యం సక్రమంగా అందజేయకపోవడంతో ప్రజల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా ఫెర్టిలైజర్ షాపులో ఎంఆర్‌పి ధర కన్నా అధిక ధరలకు విక్రయిస్తున్న వారిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామాలలో ప్రభుత్వ చౌక దుకాణాలలో గాని, దుకాణాలలో కానీ ఏదైనా సమస్యలు ఉంటే లీగల్ మెట్రాలజీ ఇన్స్‌పెక్టర్‌కు సమాచారం అందించాలని తెలిపారు. రేషన్‌షాపు దుకాణాల్లో కానీ, దుకాణాలలో కాని తూనికలలో ఇబ్బందులు ఎదురైతే 7989005014 నెంబర్‌కు సమాచారం అందించాలని తెలిపారు.

## రాష్ట్ర పునర్విభజన హామీల అమలు కాంగ్రెస్‌తోనే సాధ్యం..!

- అధికారంలోకి రాగానే ఆంధ్రుల హక్కైన ప్రత్యేక హోదాపైనే తొలి సంతకం - వైసీపీ, బీజేపీ, టీడీపీలు నమ్మించి ఎలా మోసం చేశాయో ప్రజలు గమనించాలి - విలేఖరుల సమావేశంలో కాంగ్రెస్ ఇంచార్జ్ పొడపాటి రామానాయుడు

ఉరవకొండ, మార్చి 2 ప్రభాతవార్త



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పొడపాటి రామానాయుడు తదితరులు

2014లో రాష్ట్ర పునర్విభజన సమయంలో నాడు యుపీఏ-2 ప్రభుత్వానికి నాయకత్వం వహించిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ అమలు కావాలంటే కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం ఒక్కటే మార్గమని వైసీపీ, బీజేపీ, టీడీపీ పార్టీలు ఇప్పటిదాకా ప్రజలను నమ్మించి మోసం చేస్తూనే వస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పొడపాటి రామానాయుడు అన్నారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన సీపీఎం, సీపీఐ పార్టీల నాయకులతో కలిసి మాట్లాడారు. 1వ తేదీన తిరుపతిలో జరిగిన న్యాయ సాధన సభలో పీసీసీ చీఫ్ వై.ఎస్.షర్మిలరెడ్డి, ఏఐసీసీ ముఖ్య నేత సచిన్‌పైలట్ ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు నినాదంతో అధికారంలోకి రాగానే రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తూ రాహుల్‌గాంధీ తొలి సంతకం చేస్తారని కాంగ్రెస్ పార్టీ 2వ హామీ అయిన ప్రత్యేక హోదాపై డిక్లరేషన్ ప్రకటించారన్నారు. నాడు పునర్విభజన సమయంలో కాంగ్రెస్ రాష్ట్రానికి 5 సంవత్సరాలపాటు ప్రత్యేక హోదా ప్రకటిస్తే 5కాదు 10సంవత్సరాలు కావాలని బీజేపీ,కాదు 15 సంవత్సరాలు కావాలని టీడీపీ డిమాండ్ చేశాయని గత ఎన్నికల్లో తమకు ఎక్కువ ఎంపీ స్థానాలుఇస్తే హోదాసాధిస్తామని వైసీపీ ప్రజలనునమ్మించి మోసం చేసిందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తే అప్పులభారం తగ్గి నిరుద్యోగులకు ఉద్యోగాలు లభిస్తాయన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తే ఉరవకొండ నియోజకవర్గంలో యువతకు ఉపాధి కల్పించేందుకు పరిశ్రమలను ఏర్పాటు చేయించే బాధ్యతను తాను తీసుకుంటానన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రతి పేద కుటుంబానికి నెలకు 5వేల రూపాయలు చొప్పున ఏడాదికి 60వేలు, రైతు రుణమాఫీ, 500 రూపాయలకే గ్యాస్ కనెక్షన్, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం లాంటి హామీలు అమలు చేస్తుందన్నారు. సీపీఎం మండల కార్యదర్శి ఎన్.మధుసూదన్ మాట్లాడుతూ బీజేపీను గద్దెదించాల్సిన అవసరం ఉందని టీడీపీ, జనసేన, వైసీపీలు బీజేపీతో అంటకాగుతున్నాయన్నారు. సీపీఐ, సీపీఎం పార్టీలు ఇండియా కూటమితో కలిసి పనిచేస్తున్నాయన్నారు. ప్రభుత్వ పరిశ్రమలు ప్రైవేటుపరం కాకుండా ఉండాలన్నా, కొత్త పరిశ్రమలు ఏర్పాటు కావాలన్నా కేంద్రం, రాష్ట్రంలో బీజేపీ, వైసీపీలను ఇంటికి పంపి ఇండియా కూటమికి అధికారం కట్టబెట్టాల్సిన అవసరం ఉందన్నారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి సోనియా శీన, కార్యదర్శి ఇంద్రావతి ఓబులేసు, పట్టణ సుధాకర్, ప్రధాన కార్యదర్శి ఖాన్, వజ్రకరూరు మండల అధ్యక్షులు శ్రీకాంత్‌వర్మ, ప్రధాన కార్యదర్శి లింగన్న, నాయకులు రవి, హనుమంతు, సీపీఐ మండల కార్యదర్శి తలారి మల్లి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి రాకెట్ల వై.మధుసూదన్‌రెడ్డి..!

-ఉరవకొండ అసెంబ్లీ టికెట్టు ఇవ్వాలని దరఖాస్తు?

ఉరవకొండ, మార్చి 2 ప్రభాతవార్త



రాకెట్లకు చెందిన వై.మధుసూదన్‌రెడ్డి

మండల పరిధిలోని రాకెట్ల గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు వై.మధుసూదన్‌రెడ్డి త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు తెలియవచ్చింది. తనకు ఉరవకొండ అసెంబ్లీ టికెట్టు కేటాయించాలని కోరుతూ పార్టీ అదిష్టానానికి ఆయన దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో రాష్ట్ర కార్యదర్శిగావున్న ఆయన దాదాపు 8 నెలల క్రితం సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. నాటి నుండి ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరుతారని విస్తృతంగా ప్రచారం కొనసాగుతూ వచ్చింది. వై.ఎస్.షర్మిలరెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చేపట్టిన తరువాత తొలిసారి జిల్లా పర్యటనకు రాగా ఆమెను ప్రత్యేకంగా కలిసి పలు విషయాలను చర్చించి టికెట్టు ఖరారు చేస్తే పార్టీలోకి వస్తానని ప్రతిపాదన పెట్టినట్లు సమాచారం. ఈ క్రమంలో మూడు నాలుగు రోజుల క్రితం వై.మధుసూదన్‌రెడ్డి పార్టీ ఉరవకొండ అసెంబ్లీ టికెట్టు కోసం పార్టీ అదిష్టానానికి దరఖాస్తు చేసుకోవడంతో ఆయన త్వరలోనే పార్టీలో చేరుతారని స్పష్టమవుతుండగా ఈ విషయాన్ని ఆయన ముఖ్య అనుచరులు కూడా దృవీకరిస్తున్నారు. అదే జరిగితే ప్రధాన పార్టీలైన వైఎస్సారసీపీ, తెలుగుదేశంతోపాటు కాంగ్రెస్ పార్టీ కూడా అసెంబ్లీ స్థానానికి గట్టి పోటీ ఇస్తుందని చెప్పవచ్చు.

## మడకశిర తేదేపా అభ్యర్థిని మార్చకపోతే రాజీనామాలు చేస్తాం

మడకశిర మార్చి 02 ప్రభాతవార్త;



మాట్లాడుతున్న బూత్ ఇంఛార్జ్‌లు

మడకశిర నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సునీల్ కుమార్‌ను మార్చాలని లేనిపక్షంలో తామంతా రాజీనామాలు చేస్తామని తెలుగుదేశం పార్టీ బూత్ ఇంఛార్జ్‌లు ఒక ప్రకటనలో తెలియజేశారు. స్థానిక బాలాజినగర్‌లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నియోజకవర్గంలోని 237 మంది బూత్ ఇంఛార్జ్‌లు పాల్గొని వారు మాటాల్డుతూ నారాచంద్రబాబునాయుడు మడకశిర ఎస్సీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సునీల్‌కుమార్ ఎంపిక చేసి మడకశిరలో తెలుగుదేశం పార్టీ సీటును పోగొట్టుకొనే పరిస్థితులు తెచ్చారని వెంటనే సునీల్‌కుమార్‌ను తప్పించి వేరే అభ్యర్థిని ఎంపిక చేయాలని లేని పక్షంలో తామంతా పార్టీ పదవులకు పార్టీ సభ్యత్వానికి మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తామని తెలిపారు. పార్టీకి ఎంతో కష్టపడి పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వకుండా పార్టీకి కష్టపడని వారిని ఎంపిక చేయడం ఏ మాత్రం సమంజసం కాదని వారు అన్నారు. అభ్యర్థిని మార్చితే విజయమని లేకుంటే ఓటమి తప్పదని వారు తీవ్రస్థాయిలో హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సునీల్‌కుమార్‌ను మార్చి వేరే ఎవరిని ఎంపిక చేసిన తామంతా కలసికట్టుగా పనిచేస్తామని లేని పక్షంలో మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తామని తెలియజేశారు.

## ఆర్టిసి అభివృద్ధికి సహకరించండి

- డిపో మేనేజర్ సత్యనారాయణ

ధర్మవరం రూరల్, మార్చి 2 ప్రభాతవార్త

ఆర్టిసి ఆదాయ అభివృద్ధికి ప్రయాణికులు వ్యాపారస్తులు సహకరించాలని డిపో మేనేజర్ సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ధర్మవరం-పులివెందుల రూట్‌లో లక్కీ డీప్ లాటరీ ప్రయాణికుల సమక్షంలో తీయడంజరిగింది. విజేతలైనవారందరికీ కూడా బహుమతులను డిపో మేనేజర్‌పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ.. మొదటి బహుమతి శ్రీనివాసులు-పులివెందుల, రెండవబహుమతి షరీఫ్-వెలిదండ్ల, మూడవ బహుమతి వినోద్‌కుమార్-పార్లపల్లి లక్కీడిప్‌లో విజేతలుఅయ్యారని తెలిపారు. ప్రయాణికుల సంక్షేమమే మా ధ్యేయమని వారు తెలిపారు. ఆర్టిసి బస్సులలో ప్రయాణికులుసలహాలు, సూచనలు, ఫిర్యాదులు కూడా చేయవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ వెంకటేషులు, ఆఫీస్ స్టూడెంట్ ప్రేమ్‌కుమార్, ఆఫీసు సిబ్బంది, ఎడిసిలు, అసోషియేషన్ నాయకులు, డ్రైవర్లు, కండక్టర్లు ప్రయాణికులు పాల్గొన్నారు.



బహుమతులను అందజేస్తున్న డిపో మేనేజర్ సత్యనారాయణ

07ATP02_07ATP02.qxd 02-03-2024 PM 11:36 Page 1



# ఈవిఎం గోడౌన్లను తనిఖీ చేసిన కలెక్టర్ ఎం.గౌతమి



గోడౌన్లను తనిఖీ చేస్తున్న కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం, మార్చి 2 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం నగరంలోని పాత ఆర్డిఓ కార్యాలయం కాంపౌండ్‌లో ఉన్న ఈవిఎం గోడౌన్లను జిల్లా క లెక్టర్ ఎం.గౌతమి తనిఖీ చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నెలవారి తనిఖీల్లో భాగంగా గురువారం రాత్రి ఈవిఎంలను భద్రపరిచిన గోడౌన్లను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా భద్రతా చర్యలను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలన చేశారు. సిసి టివిలు పని చేస్తున్నాయా అంటూ జిల్లా కలెక్టర్ ఆరాతీశారు. ఈ వీఎం గోడౌన్ల వద్ద పటిష్ట బందోబస్తు నిత్యం కొనసాగాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, ఆర్డిఓ జి.వెంకటేష్, కలెక్టర్ కోఆర్డినేషన్ సూపరింటెండెంట్ రవికుమార్, ఎలక్షన్ సెల్ సీనియర్ అసిస్టెంట్ శామ్యూల్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీసాయి విజ్ఞాన్ పాఠశాల వార్షికోత్సవం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ

**అనంతపురం న్యూటౌన్, మార్చి 2 ప్రభాతవార్త**

నగరంలో మూడు రోడ్డులో ఉన్న శ్రీ సాయి విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల 13వ వార్షికోత్సవం శనివారం రామచంద్రానగర్‌లోని టిటిడి కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ హాజరై మాట్లాడుతూ.. పిల్లలకు చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఎంతో అవసరమన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి ఈ కార్యక్రమంలో శ్రీసాయి విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల డైరెక్టర్లు ఎంపి శ్రీనివాసులు, సి.కరుణాకర్‌బాబు, విద్యార్థులు, తల్లిదండ్రులు సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ప్రదర్శనకు రెండు ప్రాజెక్టులు ఎంపిక



ప్రాజెక్టులను పరిశీలిస్తున్న డివైఈఓ శ్రీనివాసరావు, జిల్లా సైన్స్ అధికారి బాలమురళీ కృష్ణ

**అనంతపురం న్యూటౌన్, మార్చి 2 ప్రభాతవార్త**

నగరంలోని సైన్స్ సెంటర్‌లో శనివారం ఇఎండిపి జిల్లా స్థాయి ప్రదర్శనలు నిర్వహించారు. గతరెండు సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలల్లో 9 వ తరగతి చదువుతున్న విద్యార్థుల్లో వ్యాపార మెళకువలు, నూతన ఆవిష్కరణపై ఇఎండిపి నిర్వహించబడుతోంది. ఇందులో 73 పాఠశాల నుంచి సుమారు 100 ప్రాజెక్టులు ప్రదర్శనకు నమోదు కాగా వాటిలో 10 ప్రాజెక్టులను జిల్లా స్తాయి ప్రదర్శనకు ఎంపికయ్యాయి. ఈ ప్రదర్శన అనంతపురం డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు, ఈఎండిపి ప్రాజెక్ట్ అనంతపురం పి.గోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

# కార్యకర్తలకు అండగా ఉంటాం



ఆర్థిక సాయం చేస్తున్న దృశ్యం

**అనంతపురం, మార్చి 2 ప్రభాతవార్త బ్యూరో**

కళ్యాణదుర్గం నియోజకవర్గం కార్యకర్తలకు నిరంతరం అందు బాటులో ఉండి అండగా ఉంటామని కళ్యాణదుర్గం టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు కుమారుడు అమిలినేని యశ్వంత్ అన్నారు. ఆయన శనివారం మండలంలోని బోరంపల్లి, పాలవాయి గ్రామాలలో ఒకరు అనారోగ్యం, మరొకరు ప్రమాదవశాత్తు మృతి చెందిన ఇరువురు కుటుంబాలను పరామర్శించారు. ఒక్కొక్క కుటుంబానికి రూ.10వేలు చొప్పున ఆర్థిక సాయం చేశారు. బోరంపల్లి గ్రామానికి చెందిన బోయ లక్ష్మిదేవి వారం క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. మృతురాలి కుమారుడు బోయ గంగాధర్‌ను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. పాలవాయి గ్రామానికి చెందిన రామాంజినేయులు ప్రమాద వశాత్తు మరణించారు. రెండు రోజుల క్రితం మృతిని భార్య మారెక్కకు ధైర్యం చెప్పి ఆర్థిక సాయం అందించారు.

# రైతు భరోసా సమావేశం



సమావేశంలో మట్లాడుతున్న ఎం.రవి

**అనంతపురం రూరల్,మార్చి2,ప్రభాతవార్త:**

అనంతపురం రూరల్ మండలం, ఏ.నారాయణపురం రైతు భరోసా కేంద్రం నందు రబి ఈ పంట నమోదు, గ్రామ సభ జరిగినది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా అనంతపురం సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం.రవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూరల్ మండల పరిధిలో 2023-24 సంబంధించి 880 మంది రైతులు 2188.02 ఎకరాలలో రైతులు రబి పంటను సాగు చుసినట్లు తెలిపారు. పంట నమోదు వివరాలు మార్చి 1 నుండి 3 వరకు ఆర్‌బికెలలో సామాజిక తనిఖీ నిమిత్తం అంటించటం జరుగుతుందని, రైతులు సరిచూసుకొని అభ్యంతరాలు మార్చి 5లోపల తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం మండల వ్యవసాయాధికారి సోమశేఖర్, ఏ.నారాయణపురం ఆర్‌బికె అధికారి నాగలత మరియు రైతులు పాల్గొన్నారు.

# విహారయాత్రలో విద్యార్థుల అదృశ్యం

: కన్నవారికి కన్నీటి శోకం

: యాజమాన్య తీరుపై కుటుంబ సభ్యుల ఆగ్రహం



పెన్నా కాలేజి వద్ద ఆందోళనకు దిగిన విద్యార్థుల బంధువులు

**యాడికి(తాడిపత్రి),మార్చి2, ప్రభాతవార్త**



అదృశ్యమైన పెద్దరాజు,శేషానందరెడ్డి

విహారయాత్రకు వెళ్లి అదృశ్యమైన ఇద్దరు విద్యార్థుల కుటుంబాల్లో విషాదం అలముకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు వివరాలు యాడికి మండలం బోయరెడ్డిపల్లి వద్దనున్న పెన్నా సిమెంట్స్ కర్మాగారం ఆవరణలోని డిగ్రీ కాలేజీ ఆఫ్ సిమెంట్ సైన్స్ కళాశాలకు చెందిన డిగ్రీ చివరి సంవత్సరం విద్యార్థులు శుక్రవారం ఉదయం తమిళనాడులోని మహాబలిపురానికి విహార యాత్రకు వెళ్లారు. పెన్నా సిమెంట్స్ వద్ద బయలు దేరే సమయంలోనూ, మహాబలిపురంలో బస్సు దిగిన తర్వాత ఆ విద్యార్థులు తమ తల్లిదండ్రులతో చరవాణిలో మాట్లాడారు. అయితే శనివారం ఉదయం యాడికి మండలం కుందనకోటకు చెందిన మంచి పెద్దయ్య కుమారుడు పెద్దరాజు, పెద్దవడుగూరు మండలం అప్పేచెర్లకు చెందిన వెంకట్రామిరెడ్డి కుమారడు శేషానందరెడ్డిలు కనిపించకుండా పోయారు. వీరు సముద్రం సమీపంలో సేదతీరు తున్నట్లు, అలలధాటికి కనిపించకుండా పోయినట్లు విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం అందినట్లు తెలుస్తోంది. ఉదయం 11 గంటలకు తల్లిదండ్రులకు తమ పిల్లలు కనిపించడం లేదనే సమాచారం అందింది. దీంతో అప్పేచెర్లకు చెందిన శేషానందరెడ్డి తల్లిదండ్రులు నేరుగా మహాబలిపురానికి వెళ్లారు. కుందనకోటకు చెందిన పెద్దరాజు తల్లిదండ్రులు, బంధువులు కాలేజీ వద్దకు వచ్చి ఆందోళనకు దిగారు. రూ. 15 వేలు ఫీజు కట్టకుంటే తమ పిల్లలను మోకాళ్ల మీద కూర్చోబెట్టి కఠినంగా వ్యవహరించే కళాశాల యాజమాన్యం ఇప్పుడు ఎందుకు బాధ్యతగా వ్యవహరించలేదని ప్రిన్సిపాల్ సుమతిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు వచ్చినా..కలెక్టర్ వచ్చినా కొడుకును పోగొట్టుకున్న తమకు న్యాయం చేయకపోతే వదిలేది లేదని వాగ్వాదానికి దిగారు. కాలేజిని ముట్టడించడానికి ప్రయత్నించడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి పరిస్థితిని చక్కదిద్దారు. విద్యార్థుల ఆచూకీ తెలుసుకొని వచ్చిన తర్వాత యాజమాన్యంతో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తామని శిక్షణ డీఎస్పీ హేమంత్, ఇన్‌ఛార్జి సీఐ రోషన్‌లు బాధితులకు నచ్చచెప్పడంతో వారు శాంతించారు. దీంతో పెద్దరాజు తల్లి దండ్రులు కొడుకు ఆచూకీని వెతుక్కుంటూ మహాబలిపురానికి బయలుదేరి వెళ్లారు.

# గోడపత్రికల విడుదల



గోడపత్రికలను విడుదల చేస్తున్న ఎబివిపి నాయకులు

**తాడిపత్రిఅర్బన్, మార్చి 2 ప్రభాతవార్త**

పట్టణంలోని ఐటిఐ కళాశాలలో శనివారం ఎబివిపి స్టూడెంట్ మేనిఫెస్టో గోడపత్రికలను స్థానిక ఎబివిపి నాయకులు విడుదల చేశారు. ఈ నెల 5వతేదీన తిరుపతిలో విద్యారంగ పునరజ్జీవం కోసం ఎబివిపి ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలపై స్టూడెంట్ మేనిఫెస్టో రిలీజ్ చేస్తున్నట్లు నాయకులు సాయికార్తీక్, దేవేంద్ర తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కావునా విద్యార్థులందరూ కలిసి వచ్చి ఛలో తిరుపతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

# నిశ్చితార్థ వేడుకకు హాజరైన రమేష్‌రెడ్డి



శుభాకాంక్షలు తెలుపుతున్న రమేష్‌రెడ్డి

**తాడిపత్రిఅర్బన్, మార్చి 2 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణంలోని వెంకటేశ్వర ఫంక్షన్‌హాల్‌లో శనివారం జరిగిన నిశ్చితార్థ వేడుకకు వైసిపి రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రమేష్‌రెడ్డి కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం ఆయన నూతన గృహప్రవేశ కార్య క్రమంలో పాల్గొన్నారు. ఆయన వెంట పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

# నేటి నుండి శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



**తాడిపత్రిఅర్బన్, మార్చి 2 ప్రభాతవార్త**

పట్టణంలోని పెన్నానది తీరాన వెలసిన పురాతన శ్రీబుగ్గరామలింగేశ్వర సా ్వమి, శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవార్ల బ్రహ్మోత్సవాలు ఆదివారం నుండి ఘనంగా ప్రారంభం కానున్నాయి. ఆలయ అర్చకులు చంద్రశేఖర్‌శర్మ, నందు స్వామి, రామకృష్ణశర్మలు శ్రీబుగ్గరామలింగేశ్వరసా ్వమి వారికి, మహేష్‌శర్మ, రవిశర్మ, తేజస్వామి, గంగాధర్‌శర్మలు శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారికి, శంకరయ్య శర్మ, గిరిశర్మలు శ్రీసీతారాములు, నవగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా 3వతేదీ ఆదివారం అంకురార్పణ, స్వామివారికి అభిషేకాలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 4న సాయంత్రం ధ్వజారోహణం, రాత్రి చిత్రగోపురం, 5న శ్రీపార్వతీపరమేశ్వరులు ఉదయం వాసుకీవాహనంపై విహరించనున్నారు. రాత్రి శేషవాహనముపై భక్తులకు దర్శనమివ్వనున్నారు. 6న సింహవాహనము, 7న నరమృగ వాహనము, 8న మహాశివరాత్రి పండుగ సందర్భంగా ఉదయం నంది వాహనము, రాత్రి అధికారనంది వాహనంపై పురవీధుల్లో స్వామివారు ఊరేగనున్నారు. 9న గజవాహనం, 10న ఉదయం స్వామివారి కల్యాణోత్సవం, మధ్యాహ్నం స్వామివారి మహారథోత్సవం నిర్వహించనున్నారు, 11న అశ్వవాహనము, 12న ఉదయం వసంతోత్సవం, రాత్రి హంసవాహనంపై స్వామివారు దర్శనమివ్వనున్నారు. 13వతేదీ ఏకాంతోత్సవంతో స్వామి వారి బ్రహో ్మత్సవాలు ముగియనున్నాయి. ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఇఒ సుబ్రమణ్యం, ఆలయ కమిటీ చైర్మన్ పోలిశెట్టి ఆంజనేయులు, కమిటీ సభ్యులు రాఘవేంద్రారెడ్డి, రమేష్, హరిప్రసాద్, భగీరథమ్మలు ఏర్పాట్లు చేపట్టారు. ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తుల రద్దీని దృష్టిలో వుంచుకుని ఆలయంలో భారికేడ్లను ఏర్పాటు చేశారు. ఎండవేడిమి నుండి భక్తులకు ఉపశమనం కలిగేందుకు చలువపందిళ్లు ఏర్పాటు చేశారు.

# బడా నాయకులు అండతో కబ్జా చేసి పునాదులు వేస్తున్న దుకాణం వ్యక్తి



పునాదులు తీస్తున్న దృశ్యం

**నల్లచెరువు, మార్చి 2, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణంలో సర్వే నెంబర్ 183 ప్రభుత్వ స్థలంలో ఎన్‌హెచ్ 42 జాతీయ రహదారి ప్రక్కన ఉన్న ఆర్ అండ్ బి స్థలంలో ప్రక్కన ఉన్న తుమ్మల బషీర్ అనే వ్యక్తి పట్టపగలే కబ్జా చేయడానికి పునాదుల పనులు ప్రారంభించినా అధికారులు మాత్రం కన్నెత్తి చూడలేదని మండలంలో విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మండల కేంద్రంలోని నడిబొడ్డున లక్షలు విలువ చేసే స్థలం ఉండడంతో దీంతో కొంతమంది బడా నాయకుల అండతో తమ అవసరాల కోసం పునాదులు వేసి ఆక్రమించుకోవడానికి మొదలుపెట్టాడని సంబంధిత అధికారులు వాటిపై చొరవ చూపి పునాదులు ఆపివేయాలని గ్రామ ప్రజలు కోరారు. గత ప్రభుత ్వంలో కూడా రాజకీయ వివాదాలతో శంకుస్థాపనలు, పునాది రాళ్ళకే పరిమితం చేశారు. ఏ నాయకులకు ప్రజలకు ఉపయోగపడే నిర్మాణాలు చేప్టడం లేదని, రాజకీయ పదవిలో లబ్ది పొందేందుకు కాను వారి అనుగుణంగా పనులకు శంకుస్థాపనలు చేసుకుంటూ మరోవైపు అడ్డంకులు వేస్తూ కూడా ఎవరు పట్టించుకునే పాపాన పోలేదు. మండల ప్రజలకు ఉపయోగపడే విధంగా బస్సు షెల్టర్ కారీ, ప్రయాణికులకు పాదచారులకు మరుగుదొడ్లు నిర్మించే విధంగా నల్లచెరువు పంచాయతీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఏదైనా ప్రజలకు ఉపయోగపడే నిర్మాణాలు చేపట్టాలని గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు.



పునాదులను ఆపివేస్తున్న మేజర్ పంఛాయతీ కార్యదర్శి వసుంధర

**స్పందించిన మేజర్ పంఛాయతీ కార్యదర్శి వసుంధర:**

ఈ విషయాన్ని మేజర్ పంఛాయతీ కార్యదర్శి వసుంధర దృష్టికి గ్రామ ప్రజలు తీసుకుపోవడంతో అక్కడకు చేరుకొని పునాది పనులను అడ్డుకొని ఆపించారు. ఈ స్థలం వివాదాస్పదంలో ఉందని, ప్రస్తుతం వీటిపై ఆర్ అండ్ బి స్థలమైనందున సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్తామన్నారు. మేజర్ పంఛాయతీలోని ప్రభుత్వ స్థలం ఆక్రమణకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# కష్టాల్లో ఉన్న కార్యకర్తలకు రక్షణ కవచంలా నిలుస్తా: మాజీ మంత్రి పల్లె



గాయపడ్డ అంజినప్పను పరామర్శిస్తున్న పల్లె

**ఓబుళదేవరచెరువు, మార్చి 2, ప్రభాతవార్త**

కష్టనష్టాల్లో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా రక్షణ కవచంలా నిలబడి అండగా ఉంటానని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. శనివారం ఓడిసి మండలంలో పలు కారణాలతో భాదపడుతున్న కార్యకర్తలను పల్లె పరామర్శించి అండగా ఉంటానని ఆర్థికసాయం చేసి వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపారు. అల్లాపల్లి పంచాయితీ బాలప్పగారిపల్లికి చెందిన టిడిపి సానుభూతి పరురాలు కిష్టమ్మ ఆకస్మిక మరణ వార్త తెలుసుకుని వారి స్వగ్రామానికి వెళ్లి పరామర్శించారు. మండల కేంద్రానికి ఎస్సీ సెల్ నాయకుడు మోపూరి అంజినప్ప రోడ్డు ప్రమాదంలో గాయపడ్డంతో అతన్ని పరామర్శించి త్వరగా కోలుకావాలని ఆకాంక్షించారు. అదే విధంగా పాత్రికేయుడు పూల శంకరప్ప కాలికి శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటుండగా అతన్ని పరామర్శిచారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ రహమాన్‌ను పరామర్శించి త్వరగా కోలుకోవాలని అకాంక్షించారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ.... కష్టాల్లో ఉన్న కార్యకర్తలకు తాను అండగా ఉంటానన్నారు. ఎటువంటి కష్టం వచ్చినా తనకు సమచారం అందిస్తే వారిని ఆదుకునేందుకు సిద్ధంగా ఉంటానన్నారు. తన ఊపిరి ఉన్నవంత వరకూ కార్యకర్తల క్షేమం కోసం పాటుపడతానన్నారు. పల్లె వెంట కన్వీనర్ జయచంద్ర, జడ్పీటిసి పిట్టా ఓబుళరెడ్డి, టిడిపి నాయకులు తుమ్మల మహబూబ్‌బాష, మండోజి ఆరీఫ్‌ఖాన్, చికెన్ షాను, మస్తానమ్మ, చాంద్‌బాష, పీట్ల సుధాకర్, అబ్లుహుసేన్, బిళ్లూరు శ్రీనివాసులు, డ్రిప్పు నాగరాజు తదితరులు ఉన్నారు.

# మామిడి తోటకు నిప్పు

- రూ 2.50 లక్షల నష్టం



మంటలను ఆర్పుతున్న ఆగ్నిమాపక శాఖ సిబ్బంది

**ఓబుళదేవరచెరువు, మార్చి 2, ప్రభాతవార్త**

మండలంలోని తొట్లివారిపల్లికి చెందిన గంగాధర్‌రెడ్డి మామిడితోటకు శనివారం ఆకతాయిలు నిప్పుపెట్టడంతో రూ 2.50 లక్షలు నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు వాపోయాడు. పూత, పిందె దశలో ఉన్న మామిడి తోటకు ఎవరో ఆకతాయిలు నిప్పుపెట్టారన్నారు. భారీగా నష్టం జరగకుండా సకాలంలో కదిరి నుంచి ఫైర్ ఇంజన్ వచ్చి మంటలను ఆదుపులోకి తీసుకువచ్చారన్నారు. ఆగ్నిమాపక శాఖ ఫైర్ ఆఫీసర్ మన్సూర్, లీడింగ్ ఫైర్ మెన్ వెంకటరాముడు, డ్రైవర్ ఆపరేటర్ దస్తగిరి, ఫైర్‌మెన్‌లు హొన్నూర్‌సాబ్, శ్రీనివాసులు సిబ్బంది షా, నాగరాజు, మహబూబ్‌బాషలకు బాధిత రైతు కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

# శ్రీరంగనాథస్వామికి ప్రత్యేక పూజలు

**తాడిపత్రిరూరల్, మార్చి 2 ప్రభాతవార్త**

మండలంలోని ఆలూరుకోనలో వెలసిన శ్రీరంగనాథస్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాఘమాసం నాల్గవ శనివారం పురస్కరించుకుని ఉదయం స్వామివారికి అర్చకులు అభిషేకాలు, అర్చనలు, ఆకుపూజలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామిని వివిధ రకాల పుష్పాలు, తులసి దళాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అదేవిధంగా కోనలో వెలసిన శ్రీఆంజనేయస్వామి, శ్రీషిరిడిసాయిబాబా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. పెద్దఎత్తున భక్తులు కోనకు తరలివచ్చి శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీరంగనాథస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు భక్తులు జలపాతాల్లో స్నానాలు చేసి స్వామి వారిని భక్తిశ్రద్ధలతో పూజించారు. అనంతరం హాజరైన భక్తులు నిత్య అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. ఈ కార ్యక్రమంలో ఆలయ చైర్మన్ ఆలూరు రామచంద్రారెడ్డి, ఆలయ సిబ్బంది ఆదినారాయణరెడ్డి, కాశీం పాల్గొన్నారు.



శ్రీరంగనాథస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం

# పుట్టినరోజు వేడుకలో బిఎస్ మక్బుల్ అహ్మద్



ఆలయ చైర్మెన్ భాస్కర్‌రెడ్డికి కేక్ తినిపిస్తున్న బిఎస్ మక్బుల్ అహ్మద్

**నల్లచెరువు, మార్చి 2,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని శ్రీపాలపాటిదిన్నె ఆంజనేయస్వామి ఆలయ చైర్మెన్ భాస్కర్‌రెడ్డి పుట్టిరోజు వేడుకలను ఆలయంలో ఆవరణంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. పుట్టిన రోజులు వేడుకలకు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్ అహ్మద్, రాష్ట్ర సిఈసి సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి, మాజీ రాష్ట్ర కార్యదర్శి వజ్రభాస్కర్‌రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు కొండవీటి నాగభూషణంలు ముఖ్య అతిథులుగా పాల్గొన ఆలయ చైర్మెన్ భాస్కర్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ చైర్మెన్ భాస్కర్‌రెడ్డి ఇలాంటి పుట్టిరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆంజనేయస్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా స్వామి వారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు సకల సౌకర్యాలు కల్పించడంతో పాటు ఆలయ అభివృద్ధికి కృషి చేసే శక్తిని స్వామివారు ఆయనకు ప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి బసిరెడ్డి అనిత విశ్వనాథ్‌రెడ్డి, రాష్ట్ర పాలయేకరి డైరెక్టర్ దశరథరామయ్యనాయుడు, జెసిఎస్ కన్వీనర్ షమీల్లా, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి మండెం రవికుమార్‌రెడ్డి, లీగల్ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ లింగాల లోకేశ్వర్‌రెడ్డి, సర్పంచ్‌లు పంఛరత్నమ్మ, ఉత్తన్న, హైటెక్ రమణ, జిల్లా కార్యదర్శి లక్ష్మీపతి యాదవ్, కల్లిపల్లి శ్రీనివాసులు, శ్రీధర్‌రెడ్డి, బాలకృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపిలోకి భారీగా చేరికలు



పార్టీలో చేరిన వారితో కందికుంట వెంకట ప్రసాద్

**కదిరి, మార్చి 2 ప్రభాతవార్త**

నంబులపూలకుంట మండలంలోని వైఎస్‌ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు, ముస్లిం మైనార్టీలు పెద్ద ఎత్తున టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ సమక్షంలో శనివారం తెలుగుదేశం పార్టీలోకి చేరారు. పార్టీలోకి చేరిన వారందరికీ కందికుంట వెంకటప్రసాద్ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైకాపా ప్రభుత్వంపై సొంత పార్టీ నాయకులు, కార్యకర్తలు విసిగిపోయి టిడిపిలోకి వలసబాట పడుతున్నారని వారు అన్నారు. పార్టీలోకి చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. గత సార్వత్రిక ఎన్నికల ముందు గంపెడు హామీలు ఇచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను తుంగలోకి తొక్కి అన్ని వర్గాల ప్రజలపై దాడులకు పాల్పడిన ముఖ్యమంత్రిలో ఏ మాత్రం స్పందన లేదని ఆరోపించారు. తెలుగుదేశం పార్టీతోనే భవిష్యత్తు ఉ ంటుందని భావించిన వైకాపా నాయకులు పార్టీలోకి వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పెద్దిరెడ్డి పర్యటనను విజయవంతం చేద్దాం



సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పిటిసి అనిత విశ్వనాథరెడ్డి

**నల్లచెరువు, మార్చి 2,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని పాలపాటిదిన్నె ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం మండల జెడ్పిటిసి అనితమ్మ విశ్వనాథ్‌రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలానికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై వైఎస్సార్ ఆసరా పంపిణీ కార్యక్రమానికి హాజరవుతారన్నారు. కదిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బుల్ అహ్మద్, హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బోయ శాంతమ్మలు పాల్గొననున్నారు. మండలంలోని ప్రతి వైసిపి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో బైక్ ర్యాలీలో పాల్గొని మంత్రి పెది ్దరెడ్డి పర్యటనను విజయవంతం చేద్దామన్నారు. నల్లచెరువు మండలంలో ఉన్నటువంటి నాయకులు, కార్యకర్తలు నేడు ఆదివారం ఉదయం 9 గంటలకు మండల పరిధిలోని యర్రగుంటపల్లి నుండి నల్లచెరువు స్థానిక బస్టాండ్ ఆవరణంలో వైఎస్సార్ సర్కిల్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. బైక్ ర్యాలీ అనంతరం స్థానిక తాటిచర్ల బ్రదర్స్ మైదానంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ ఆసరా బహిరంగ సభలో మంత్రి పెద్దిరెడ్డి పాల్గొని లబ్దిదారులకు వైఎస్సార్ ఆసరా మెగా చెక్కును పంపిణీ చేసి ప్రజలకు ఉద్దేశించి ప్రసంగిస్తారన్నారు. అలాగే నల్లచెరువు మండల కేంద్రంలోని నూతనంగా ఏర్పాటుచేసిన వైసిపి మండల కార్యాలయాన్ని ప్రతి ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని వైసిపి నాయకులు, కార్యకర్తలు , గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశానికి పాలయేకరి డైరెక్టర్ దశరథరామయ్యనాయుడు, ఆలయ చైర్మెన్ దేవరింటి భాస్కర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రవికుమార్‌రెడ్డి, కల్లిపల్లి శ్రీనివాసులు, శ్రీధర్‌రెడ్డి, లక్ష్మీపతియాదవ్, సర్పంచ్ హైటెక్ రమణ, డిజి ఈశ్వర్‌రెడ్డి, సూర్యనారాయణ పాల్గొన్నారు.

# నిండు జీవితానికి రెండే రెండు చుక్కలు



పల్స్‌పోలియో ర్యాలీలో పాల్గొన్న ఎస్,ఐ దిలీప్‌కుమార్

**తలుపుల,మార్చి02,ప్రభాతవార్త**

05సంవత్సరాల లోపు పిల్లలందరికి పోలియో చుక్కలు వేయించాలని వైద్యులు అఫ్తాఫ్,శ్రీలత ఆద్వర్యంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నుండి బస్టాండు మూడు రోడ్ల కూడళి వరకు ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడి,చేయి చేయి కలుపుదాం పోలియోను నిర్మూలిద్దాం అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ నేటి నుంచి మూడు రోజుల పాటు పల్స్ పోలియో కార్యక్రమానికి 58 పోలియో కేంద్రాలు,ఒక ట్రాన్సిస్ట్ పాయింట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.మొబైల్ టీమ్‌ను సైతం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమానికి వైద్య సిబ్బందితో పాటు,అంగన్‌వాడీ కార్యకర్తలతో కలిపి 250మంది సిబ్బంది పాల్గొంటారని తెలిపారు.అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 05సంవత్సరాల లోపు పిల్లందరికి మీ సమీపంలోని పోలియో కేంద్రంలో పోలియో చుక్కలను వేయించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలంటే ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్,ఐ దిలీప్‌కుమార్ పాల్గొన్నారు.

